ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 19-9-2025 సంపుటి : 1 సంచిక :96 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## గాజాపై దాడుల తీవ్రత పెంచిన ఇజ్రాయెల్

భూతల దాడులను ప్రారంభించిన ఇజ్రాయెల్ సైన్యం

తాజా దాడుల్లో 34 మంది మృతి, వందలాది మందికి గాయాలు


ప్రాణభయంతో నగరం విడిచి పారిపోతున్న పాలస్తీనీయులు మిగతా 2లో



## న్యూయార్క్ టైమ్స్‌పై ట్రంప్ పరువు నష్టం దావా

ఆ పత్రిక తనను అవమానిస్తోందని మండిపాటు

'ద న్యూయార్క్ టైమ్' పత్రిక తనను అవమానించడమే పనిగా పెట్టుకుందని అమెరికా అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు.



వాషింగ్టన్: 'ద న్యూయార్క్ టైమ్' పత్రిక తనను అవమానించడమే పనిగా పెట్టుకుందని అమెరికా అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత మిగతా 2లో

## వెంకయ్యా.. వెన్నుపోటు బాబును వెనుకేసుకు రావొద్దు




- ఎన్టీఆర్ చివరి రోజుల్లో అద్వానీ, వాజ్‌పేయి లాంటి వాళ్లు ఆయన గురించి ఆరా తీశారని.. కానీ, ఎన్టీఆర్ వల్ల లబ్ది పొందిన వెంకయ్యనాయుడు మాత్రం కనీసం పట్టించుకోలేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి అన్నారు.
- తాజాగా సజీవ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో జరిగిన పరిణామాలపై ఆమె బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్రకార్యాలయం నుంచి మాట్లాడారు.
- "ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి.. తిరిగి పొగడటం చంద్రబాబుకే చెల్లింది. చంద్రబాబుకు వెయ్యి నాలుకలు ఉన్నాయి.

తాడేపల్లి: ఎన్టీఆర్ చివరి రోజుల్లో అద్వానీ, వాజ్‌పేయి లాంటి వాళ్లు ఆయన గురించి ఆరా తీశారని.. కానీ, ఎన్టీఆర్ వల్ల మిగతా 2లో

## చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా

ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు.

ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.

విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

"మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి" అని ఆయన ప్రజలకు సూచించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

"అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి.


**విశాఖలో 'స్వస్త్ నారీ' కార్యక్రమం**

**హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశే మా నినాదం**

**మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది**

**ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా**

మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు.



ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో

## పెరమన వద్ద రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం

నెల్లూరు జిల్లాలో ఘోర ప్రమాదం..

చిన్నారితో సహా ఏడుగురు దుర్మరణం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు.



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై మిగతా 2లో

## ప్రైవేట్ హాస్పిటల్స్ ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేతపై వెనక్కి తగ్గాలి



- ఆరోగ్య శ్రీ నిలిపివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మానవీయ కోణంలో హాస్పిటల్ యాజమాన్యాలు ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల పెంచడం జరిగిందని అన్నారు.

ఆరోగ్య శ్రీ నిలిపివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మిగతా 2లో

## ఏపీ వేగంగా అభివృద్ది చెందడానికి మూడు ప్రధాన కారణాలు ఇవే!


**గడిచిన 15 నెలల్లోనే ఏపీకి 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు**

చంద్రబాబు వల్లే ఇది సాధ్యమైందని వెల్లడి

క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో రాష్ట్ర రూపురేఖల మార్పు ఖాయం

ఏఐ అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశాలు

పరిశ్రమల ఏర్పాటుకు అవరోధంగా ఉన్న నిబంధనల సరళీకరణ



ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార నిర్వహణ వేగాన్ని (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తున్నామని, దీనికి నిదర్శనంగానే గడిచిన 15 నెలల్లో రాష్ట్రానికి మిగతా 2లో

## ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తోంది?

**రద్దు చేసే ఆలోచన చేయటం సిగ్గుమాలిన చర్య**

యూరియాను టీడీపీ నేతలు బ్లాక్ మార్కెట్‌క తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకునే దమ్ము చంద్రబాబుకు ఉందా? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున నిలదీశారు.



2లో

## అధికారంలోకి వచ్చాక విమోచన దినోత్సవాన్ని అధికారికం చేస్తాం



- తెలంగాణ బీజేపీ కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు జరిగాయి.
- ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

తెలంగాణ బీజేపీ కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు జరిగాయి. మిగతా 2లో

## ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు

కుడితిలో పడ్డ ఎలుకల్లా వారి పరిస్థితి..

భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ని కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

సుందరయ్య విజ్ఞాన వేదికలో విద్యార్థులు రౌండ్ టేబుల్ పెట్టుకుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు

సర్కార్ నడపడం లేదు సర్కస్ నడుపుతున్నారని వ్యాఖ్యలు చేశారు.

మంత్రులు ఒక మాట.. ముఖ్యమంత్రి మరొక మాట అంటూ ఎద్దేవా చేశారు.

సృజన్ రెడ్డికి సింగరేణిలో 300 కోట్ల టెండర్లు ఇచ్చారని.. గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్టర్లు ఇచ్చారని ఆరోపించారు.

రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీరలు ఇచ్చామని గుర్తు చేశారు.


ముంబై పోలీసులు వచ్చి డ్రగ్స్ పట్టుకుంటే తెలంగాణ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

**మోసమే కాంగ్రెస్ నైజం**

**నాపై కోపం సిరిసిల్లపై చూపిస్తున్నారు..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మీడియాతో నిర్వహించిన మిగతా 2లో

'త్వరలో ప్రెస్ మీట్ పెడతా. ఫోర్త్ సిటీ లేదు ఏం లేదు. మొత్తం వసూళ్లే. ప్రజల అందరికీ త్వరలోనే అర్థం అవుతుంది' అని మాజీ మంత్రి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చున్నారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారికి అధికారం దక్కుతుందని చెప్పుకొచ్చారు.



## యూరియా బస్తా ఇవ్వలేని అసమర్థ ఎంపీలు రాజీనామా చేయాలి




- రైతులకు యూరియా బస్తాను ఇవ్వలేని అసమర్థ ఎంపీలు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ బాల్కొండ ఎమ్మెల్యే , మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.
- నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలో మీడియాతో మాట్లాడారు. ఎంపీ అరవింద్ కు పలుకుబడి ఉంటే మోదీ దగ్గరికి వెళ్లి యూరియా తీసుకురావాలని అన్నారు. మిగతా 2లో

## గాజాపై దాడుల తీవ్రత పెంచిన ఇజ్రాయెల్

ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలు నూతన రూపు సంతరించుకున్నాయి. గాజా నగరాన్ని బాంబులతో దుమ్మెత్తిపోస్తున్న ఇజ్రాయెల్ సైన్యం ఇప్పుడు నేరుగా భూమిపై అడుగుపెట్టింది. భూతల దాడులు ప్రారంభించి నగరంలోని హమాస్ గుట్టును దహించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే శివారు ప్రాంతాల్లోకి ప్రవేశించిన బలగాలు నగరం నడిబొడ్డు దిశగా కదులుతున్నాయి.కొన్ని రోజులుగా వైమానిక దాడులతో తీవ్రంగా దెబ్బతిన్న గాజా నగరం ఇప్పుడు భూతల దాడులను ఎదుర్కొంటోంది. ప్రాణభయంతో వేలాది మంది పాలస్తీనీయులు నగరాన్ని వదిలి పారిపోతున్నారు. ఇజ్రాయెల్ సైనిక అధికారి ఒకరు మాట్లాడుతూ, "ఇది ఆపరేషన్‌లో ప్రధాన దశ. లక్ష్యం - హమాస్ నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించడం," అని తెలిపారు.తాజాగా జరిగిన దాడుల్లో 34 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడినట్లు సమాచారం. ఐక్యరాజ్య సమితి (ఐరాస) ఒక నివేదికలో "గాజాలో మానవతా విపత్తు తలెత్తే ప్రమాదం ఉంది" అని హెచ్చరించిన రోజే ఈ దాడులు జరగడం గమనార్హం.ఐడీఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్) వెల్లడించిన వివరాల ప్రకారం: దాడుల ప్రారంభానికి ముందు గాజాలో పది లక్షల మందికి పైగా పాలస్తీనా వాసులు నివాసం ఉండేవారు. దాడుల నేపథ్యంలో ఇప్పటివరకు 3.5 లక్షల మంది నగరం విడిచి వెళ్లారు.

## న్యూయార్క్ టైమ్స్‌పై ట్రంప్ పరువు నష్టం దావా

డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. అంతేకాకుండా విపక్ష డెమొక్రటిక్ పార్టీకి కరపత్రికగా మారిపోయిందని ఆరోపించారు. తనకు, తన కుటుంబానికి, వ్యాపారానికి వ్యతిరేకంగా తప్పుడు స్టేట్‌మెంట్లు ప్రచురిస్తోందని ధ్వజమెత్తారు. ఆ పత్రికపై కోర్టులో పరువు నష్టం దావా వేసినట్లు తెలిపారు. తనకు జరిగిన నష్టానికి గాను ఆ పత్రిక 1ఈ ఈ మేరకు రాత్రి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అయితే, ట్రంప్ డిమాండ్ చేస్తున్న సొమ్ము ద న్యూయార్క్ టైమ్స్ పత్రిక మార్కెట్ విలువ కంటే అధికం కావడం గమనార్హం. పాత్రికేయ రంగంలో ప్రమాణాలను పునరుద్ధరించడం, సమగ్రతను కాపాడడం తన ఉద్దేశమని ట్రంప్ చెబుతుండడం విశేషం. అయితే, నిపుణుల వాదన మరోలా ఉంది.న్యూయార్క్ టైమ్స్‌పై పరువు నష్టం దావా వేయడం ద్వారా పత్రికా స్వేచ్ఛను హరించాలని, వ్యతిరేక గళాలను అణచివేయాలని ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోందని అంటున్నారు.

## వెంకయ్యా.. వెన్నుపోటు బాబును వెనుకేసుకు రావొద్దు

లబ్ది పొందిన వెంకయ్యనాయుడు మాత్రం కనీసం పట్టించుకోలేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి అన్నారు. తాజాగా సజీవ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో జరిగిన పరిణామాలపై ఆమె బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్రకార్యాలయం నుంచి మాట్లాడారు. "ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి.. తిరిగి పొగడటం చంద్రబాబుకే చెల్లింది. చంద్రబాబుకు వెయ్యి నాలుకలు ఉన్నాయి. ఎన్టీఆర్ చావుకు కారణమైన వ్యక్తి చంద్రబాబు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి ఇప్పుడు ఆయనపై గొప్పగా పుస్తకాలు రాస్తున్నారు. చంద్రబాబు మీద ప్రజాస్వామ్యం విధ్వంసం అని పుస్తకం రాస్తే బాగుండేది. ఎన్టీఆర్ ని పార్టీ అధ్యక్షుడుగా చంద్రబాబు తొలగించిన విషయాన్ని కూడా ఆ పుస్తకంలో రాయాలి. చివరి రోజుల్లో జరిగిన పరిణామాలు, ఆస్తులు లాక్కోవటం, వైశ్రాయ్ హోటల్ పరిణామాలు కూడా రాయాలి. ఇవన్నీ అప్పట్లో ఎన్టీఆరే చెప్పారు కదా. జగన్ పాలన గురించి వెంకయ్యనాయుడు విమర్శలు చేయటం దారుణం. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన వ్యక్తితో వెంకయ్య నాయుడు తిరుగుతున్నారు. పేద ప్రజలకు మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేస్తున్న చంద్రబాబుతో ఎలా స్నేహం చేస్తున్నారు?. ఎన్టీఆర్ చివరి రోజుల్లో ఆయన గురించి అద్వానీ, వాజ్ పేయి లాంటి వారు ఆరా తీశారు. కానీ ఎన్టీఆర్ వలన లబ్ధి పొందిన వెంకయ్య నాయుడు చివర్ల కనీసం పట్టించుకోలేదు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత చంద్రబాబు, వెంకయ్య నాయుడుకు లేదు. తెలుగు భాషకు పట్టం కట్టిన జగన్‌ను విధ్వంసకారుడు అని అనటానికి నోరెలా వచ్చింది?. రాష్ట్రంలో దౌర్భాగ్య పరిస్థితులు ఉంటే చంద్రబాబు పాలన బాగుందని వెంకయ్య ఎలా అంటారు?. రైతులు రోడ్డు మీద పడితే పట్టించుకోని చంద్రబాబు విధ్వంసకారుడు కాదా?. అబద్ధాలు చెప్తూ వెన్నుపోటు పొడిచే చంద్రబాబును భుజాల మీద మోయవద్దు. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధిస్తామంటున్న టీడీపీ నేతలు సిగ్గుపడాలి. గతంలో వాజ్ పేయి, గుజ్రాల్, దేవగౌడలాంటి వారు భారతరత్న ఇస్తానంటే అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మళ్ళీ భారతరత్న పేరు ఎత్తుతున్నారు? అని ఆమె మండిపడ్డారామె.

## ప్రైవేట్ హాస్పిటల్స్ ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేతపై వెనక్కి తగ్గాలి

మానవీయ కోణంలో హాస్పిటల్ యాజమాన్యాలు ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల పెంచడం జరిగిందని అన్నారు. గడిచిన 21 నెలలలో రాష్ట్ర వ్యాప్తంగా 1779 కోట్ల రూపాయలను ఆరోగ్య శ్రీ కింద ప్రైవేట్ హాస్పిటల్‌లకు ప్రభుత్వం చెల్లించిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1375 వైద్య చికిత్సల చార్జీలను సగటున 22 శాతానికి పైగా పెంచిందన్నారు. కొత్తగా 163 రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్య శ్రీలో చేర్చి పేదలకు ఇబ్బందులు లేకుండా మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు.కొత్త ప్యాకేజీల చేర్పుతో అదనంగా 487.29 కోట్ల రూపాయలు పేదలకు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వం 2014-23 నవంబర్ వరకు సగటున నెలకు 57 కోట్ల రూపాయలు హాస్పిటల్ లకు చెల్లించగా 2023 డిసెంబర్ నుండి 2024 డిసెంబర్ వరకు సగటున 75 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. మా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని పేర్కొన్నారు.

## అధికారంలోకి వచ్చాక
## విమోచన దినోత్సవాన్ని అధికారికం చేస్తాం

ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే అధికారికంగా చేయడం కాదన్న ఆయన.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు.1948 సెప్టెంబర్ 16 వరకూ నిజాంల పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం.. సెప్టెంబర్ 17న భారత సమాఖ్యలో విలీనమైంది. నాటి నుంచి ప్రతి ఏడాది ఈరోజును రాష్ట్ర విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చినా.. హైదరాబాద్ సంస్థానంలో మాత్రం నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలన మరో 13 నెలలు కొనసాగింది. వారి పాలనలో హైదరాబాద్ సంస్థానం బానిసత్వంలో మగ్గిపోయింది. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ నేతృత్వంలో అప్పటి భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో ప్రకటించింది. 1948 సెప్టెంబర్ 13న ఇండియన్ ఆర్మీ హైదరాబాద్ లోకి ప్రవేశించగా.. నాలుగురోజుల్లో నిజాం వారికి లొంగిపోయాడు.

## యూరియా బస్తా ఇవ్వలేని
## అసమర్ధ ఎంపీలు రాజీనామా చేయాలి

వేల్పూర్ : రైతులకు యూరియా బస్తాను ఇవ్వలేని అసమర్ధ ఎంపీలు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ బాల్కొండ ఎమ్మెల్యే , మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలో మీడియాతో మాట్లాడారు.ఎంపీ అరవింద్ కు పలుకుబడి ఉంటే మోదీ దగ్గరికి వెళ్లి యూరియా తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత రోజురోజుకు తీవ్రతరమవుతుందని పేర్కొన్నారు. యూరియా సమస్యపై గత నెల రోజుల నుంచి బీఆర్ఎస్ అన్ని వేదికల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నా, రేవంత్ రెడ్డిని ప్రజలు తిడుతున్నా, శాపనార్థాలు పెడుతున్నా దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ హయాంలో రైతులు చెప్పులు , పాస్ బుక్‌లు లైన్లో పెట్టే పరిస్థితి మళ్లీ వచ్చిందని విమర్శించారు. నిజామాబాద్, బాల్కొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్నారు.

## ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి..
## కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి హితవు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముందు తన ఇంటిని, పార్టీని చక్కదిద్దుకోవాలని హితవు పలికిన ఆయన, రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా ఏమిటో చూపించాలని సవాల్ విసిరారు. "నీకు విజన్ ఉందా? మీ నాన్నకు ఉందా? అన్నది తెలుసుకో. మూడున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల నాటికి నువ్వు అమెరికాలో ఉంటావో, ఇండియాలో ఉంటావో కూడా ప్రజలకు సందేహంగా ఉంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 కుటుంబాలకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. "ప్రతి సంవత్సరం లక్ష ఇళ్లు కట్టినా, పదేళ్లలో పది లక్షల పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరేది. కానీ గత ప్రభుత్వం కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల కమీషన్లపైనే దృష్టి పెట్టింది తప్ప పేదల గృహ నిర్మాణాన్ని పట్టించుకోలేదు" అని ఆయన ఆరోపించారు. పాము కోరల్లో విషం ఉన్నట్టు, బీఆర్ఎస్ నేతలు ఒళ్లంతా విషం నింపుకుని తిరుగుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా

విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు.

మహిళల ఆరోగ్యానికే పెద్దపీట

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. "మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి" అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు" అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ప్రజారోగ్యానికి భరోసా

ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఈ ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం" అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మహిళాభ్యున్నతే లక్ష్యం

మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

ప్రధాని మోదీ పాలనపై ప్రశంసలు

ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజున జరగడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలోనే భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ దేశానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

విశాఖపై వరాల జల్లు

విశాఖ నగర ప్రజల స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ వాసులు చూపిన చొరవ, సేవాభావాన్ని ఎప్పటికీ మరువలేను. విశాఖ దేశంలోనే అత్యుత్తమ నగరం, మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం" అని ఆయన అన్నారు. త్వరలోనే నగరానికి గూగుల్ సంస్థ రాబోతోందని, భవిష్యత్తులో విశాఖను దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశ పురోగతిలో తనవంతు పాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.విశాఖలో నిర్వహించిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడారు. "సరైన సమయంలో సరైన నాయకుడు.. ప్రధాని మోదీ. 75వ జన్మదినం జరుపుకొంటున్న మోదీకి శుభాకాంక్షలు. ప్రధాని మోదీ దేశానికి అతిపెద్ద ఆస్తి. గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదు.

## ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు

చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సుందరయ్య విజ్ఞాన వేదికలో విద్యార్థులు రౌండ్ టేబుల్ పెట్టుకుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. సర్కార్ నడపడం లేదు సర్కస్ నడుపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. మంత్రులు ఒక మాట.. ముఖ్యమంత్రి మరొక మాట అంటూ ఎద్దేవా చేశారు. సృజన్ రెడ్డికి సింగరేణిలో 300 కోట్ల టెండర్లు ఇచ్చారని.. గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్టర్లు ఇచ్చారని ఆరోపించారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ కి డబ్బులు ఉండవని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా కొత్త పార్టీ పెట్టుకోవచ్చన్నారు. కేసీఆర్ చేసిన పనులను చెప్పలేకపోయాం కాబట్టే ఓడిపోయామని వెల్లడించారు.

నాపై కోపం సిరిసిల్లపై చూపిస్తున్నారు..

రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీరలు ఇచ్చామని గుర్తు చేశారు. కేటీఆర్‌పైన కోపం సిరిసిల్లపైన చూపిస్తున్నారని మండిపడ్డారు. ముంబై పోలీస్‌లు వచ్చి డ్రగ్స్ పట్టుకుంటే తెలంగాణ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి పక్షంలో రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడారని.. ఇప్పుడు అధికారంలో వచ్చినాక తెలిసిందన్నారు. పది నియోజకవర్గాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో అక్కడి స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్టీ మారిన వారితో రాజీనామా చేయించి ఎన్నిలకు పోవాలని సవాల్ విసిరారు. బీసీ బిల్లుతో బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ అంటూ మండిపడ్డారు.

ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు

ఆర్‌ఆర్‌ఆర్‌లో సౌత్ సైడ్ అలైన్‌మెంట్ మార్చారని.. సీఎం రేవంత్ బంధువులు 2,500 ఎకరాల భూములు కొన్నారన్నారు. అలైన్ మెంట్ మార్చితే ఆర్‌ఆర్‌ఆర్‌కు డబ్బులు ఇవ్వమని కేంద్రం చెప్పిందని గుర్తుచేశారు. సౌత్ సైడ్ ఆర్‌ఆర్‌ఆర్ తామే కడతాం అని రేవంత్ కేంద్రానికి చెప్పారని.. సౌత్ సైడ్ ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చడం వల్ల మిగతా ప్రాంతాల్లో కూడా అలైన్‌మెంట్ మార్చే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి బంధువుల భూముల రేట్లు పెంచేందుకు ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ అంటూ రేవంత్ రెడ్డి, వారి బంధువుల డ్రామాలు ఆడుతున్నారంటూ మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కుడితిలో పడ్డ ఎలుకల్లా వారి పరిస్థితి..

పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా ఉందంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేనీ దుస్థితిలో ఉన్నారన్నారు. ఆర్‌ఆర్‌ఆర్‌లో రేవంత్ రెడ్డి పెద్ద అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. 'త్వరలో ప్రెస్ మీట్ పెడతా. ఫోర్త్ సిటీ లేదు ఏం లేదు. మొత్తం వసూళ్లే. ప్రజల అందరికీ త్వరలోనే అర్థం అవుతుంది' అని మాజీ మంత్రి అన్నారు. తీన్మార్ మల్లన్న పార్టీపై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చన్నారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారికి అధికారం దక్కుతుందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ కు వస్తున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి పాలన నడుపుతున్నారని ఆరోపించారు. ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వక కాలేజీలు బంద్, ఆరోగ్యశ్రీ రాక హాస్పిటల్ సేవలు బంద్, యూరియా లేక వ్యవసాయం బంద్ అంటూ వ్యాఖ్యలు చేశారు.

బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..

'మా హయాంలో గ్రూప్1పేపర్ లీక్ అయిందని తెలిస్తే పరీక్ష రద్దు చేశాం. నీ హయాంలో అవకతవకలు జరిగితే ఎందుకు రద్దు చేయవు ఎవరిది నియంత పాలన. రేవంత్ రెడ్డి పాలనలో కుటుంబ పాలన లేదంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సృజన్ రెడ్డి నవ్వుతారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి మరో రెండు కాంట్రాక్టులు ఇచ్చారు. రేవంత్ రెడ్డి పని దోచుకోవడం డిల్లీకి మూటలు పంపడం' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 3 సర్వేలు చేయించిందన్నారు. మూడ సర్వేల్లోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ చేయి గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని కేటీఆర్ హితవుపలికారు.

ప్రజలను మోసగించడమే కాంగ్రెస్ నైజమని, అబద్ధాలతో అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాత రోజులను తిరిగి తెచ్చి పాలనా సామర్థ్యం లేక గత ప్రభుత్వంపై నెపం నెడుతోందని విమర్శించారు. పదేళ్లలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయామన్నారు. తెలంగాణభవన్‌లో మంగళవారం జరిగిన భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు, ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ఈ సమావేశంలో కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

దమ్ముంటే ఉప ఎన్నికలకు రావాలి

పార్టీ మారిన ఎమ్మెల్యేలు పిరికివాళ్లుగా మారారని, కాంగ్రెస్‌కు దమ్ముంటే ఉప ఎన్నికలకు రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి లక్కీలాటరీలో మంత్రి పదవి దక్కించుకొని అహంకారంతో మాట్లాడుతున్నారు..పాలేరులో ఎలా గెలుస్తారో చూద్దాం అని సవాల్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రల ను ఎదుర్కొంటున్న బీఆర్ఎస్, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బలంగా నిలబడుతుందని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## పెరమన వద్ద రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం

ఆయన బుధవారం ఓ ప్రకటన ద్వారా స్పందించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులు తనకు వివరించారని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రాష్ట్రంలో ఇసుక, కంకర రవాణా చేసే వాహనాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు."ఇసుక, కంకర తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో, రాంగ్ రూట్లలో వెళుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన సూచించారు.శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పెరమన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటనలో ఏడుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం తనను కలచివేసిందని పేర్కొన్నారు.రాంగ్ రూట్‌లో వచ్చిన లారీ.. కారును ఢీకొని దుర్ఘటనఈ విషాదకర ఘటన రాంగ్ రూట్‌లో వస్తున్న టిప్పర్ లారీ ఓ కారును ఎదురెదురుగా ఢీకొట్టడం వల్ల చోటుచేసుకున్నదని పవన్ కల్యాణ్ వివరించారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం అత్యంత విషాదకరమని తెలిపారు.

అధికారుల నుంచి వివరాలు.. ప్రభుత్వానికి సూచనలు

ఒక ప్రకటన విడుదల చేసిన పవన్, ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులు తనకు అందించారని తెలిపారు. 'ఇలాంటి ఘటనల్లో బాధిత కుటుంబాలను ప్రభుత్వం మద్దతుగా నిలబెట్టుకోవాలి,'అని ప్రభుత్వాన్ని కోరారు.ఇసుక, కంకర రవాణా చేసే వాహనాలు నిర్లక్ష్యంగా, మితిమీరిన వేగంతో నడపబడుతున్నాయని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.'ఇలాంటి వాహనాలు రూల్స్‌ను ఉల్లంఘిస్తూ రాంగ్ రూట్లలో నడుస్తుండటం ప్రజలందరినీ భయాందోళనకు గురిచేస్తోంది. అధికారులు అలాంటి వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని ఆయన డిమాండ్ చేశారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు పవన్ కల్యాణ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి బాధను తాను హృదయపూర్వకంగా అర్థం చేసుకుంటున్నానని, అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండాలి అని సూచించారు.

తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీనిలో భాగంగా 2030 నాటికి 1 లక్ష 98 వేల కోట్ల పెట్టుబడితో 20వేల మెగావాట్ల పునర్వినియోగ శక్తి ఉత్పత్తి ద్వారా 1,14,000 మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల ద్వారా 2000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టామన్నారు. ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం కింద 2025- 26 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం జిల్లాలో 550 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్న మంది తెలిపారు . పేదల సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డుల పాత్ర చాలా కీలకమైందని గత పది సంవత్సరాలుగా నిరుపేదలకు రేషన్ కార్డులు జారీలో అప్పటి పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రభుత్వం గమనించి అర్హులైన పేద కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు జారీ చేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు నూతనంగా 24, 818 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేశామని దాని ద్వారా 1 లక్ష 3 వేల 166 కుటుంబాలు కుటుంబ సభ్యులు ఉచితంగా రేషన్ పొందుతున్నారన్నారు.

## ఏపీ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలు ఇవే!

10 లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు సాధించగలిగామని రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'భాగస్వామ్య సదస్సు - 2025'కు ప్రపంచ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు లండన్‌లో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ - యూకే బిజినెస్ ఫోరం' రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలున్నాయి. మొదటిది, మాకు సుస్థిరమైన, నిరూపితమైన నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఆయన అనుభవం ఇప్పుడు నవ్యాంధ్రకు దిక్సూచిగా మారింది" అని తెలిపారు. రెండో అంశం వ్యాపార నిర్వహణలో వేగానికి ప్రాధాన్యత ఇవ్వడమని, దీనికి ఉదాహరణగా ఆర్సెలర్ మిట్టల్ సంస్థ విషయాన్ని ప్రస్తావించారు. "భారత్‌లోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలర్ మిట్టల్ సంస్థ, తమకు ఎదురైన మూడు సమస్యలను మా దృష్టికి తీసుకురాగా, కేవలం 12 గంటల్లోనే వాటిని పరిష్కరించాం. అందుకే వారు నవంబర్‌లో నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నారు" అని వివరించారు. మూడో అంశం, తమ ప్రభుత్వంలో యువ నాయకత్వం ఎక్కువగా ఉండటమని, మంత్రుల్లో 17 మంది కొత్తవారేనని, స్టార్టప్ ఆలోచనా విధానంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామని పేర్కొన్నారు.రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశంలో మరే రాష్ట్రం ఇంత సాహసోపేతమైన హామీ ఇవ్వలేదని లోకేశ్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చబోయే కీలక ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, "దక్షిణ ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రానుంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖలో డేటా సిటీ ఏర్పాటుతో రాష్ట్ర రూపురేఖలే మారిపోతాయి. ముంబై కంటే రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖకు రానున్నాయి" అని తెలిపారు. ఐటీ విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకున్నట్టే, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దీనికోసం కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఏఐని ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడుతున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలున్న యువతను తయారుచేయడానికి అక్టోబర్‌లో 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.పరిశ్రమల స్థాపనకు అడ్డంకిగా ఉన్న నిబంధనలను సరళీకృతం చేస్తున్నామని, ఇందులో భాగంగా కార్మిక సంస్కరణలు, ల్యాండ్ కన్వర్షన్, నాలా ట్యాక్స్ వంటి అంశాలపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన సూచనలను కేవలం 45 రోజుల్లోనే అమలు చేశామని లోకేశ్ గుర్తుచేశారు. రాష్ట్రంలో 5,000 ఎకరాల్లో స్పేస్ సిటీ నిర్మించబోతున్నామని, ఇందులో భాగంగా 'స్కైరూట్' సంస్థకు వారం రోజుల్లోనే 300 ఎకరాలు కేటాయించామని తెలిపారు. విజన్ - 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.టెక్ మహీంద్రా యూరప్ బిజినెస్ హెడ్ హర్షల్ అస్నానీ సంధానకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ అంతర్జాతీయ కంపెనీలకు చెందిన 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తోంది?

యూరియాను టీడీపీ నేతలు బ్లాక్ మార్కెట్‌క తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకునే దమ్ము చంద్రబాబుకు ఉందా? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున నిలదీశారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ అమ్ముకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు"అసలు మెడికల్ కాలేజీల కోసం చంద్రబాబు, జగన్‌లలో ఎవరు కృషి చేశారో చర్చించే దమ్ము టీడీపీ నేతలకు ఉందా?. చివరికి జగన్ ఇచ్చిన ఇళ్ల పట్టాలను కూడా రద్దు చేసే ఆలోచన చేయటం సిగ్గుమాలిన చర్య. రెండు రోజులపాటు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఏం నిర్ణయం తీసుకున్నారు?. ప్రజలకు ఉపయోగపడే ఒక్క నిర్ణయమైనా తీసుకున్నారా?. కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు ఆత్మస్తుతి, పరనింద తప్ప మరేమీ లేదు. తన గురించి డబ్బా కొట్టుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదు. సంక్షోభంలో ఉన్న రైతులను అందుకోవటానికి ఏం చర్యలు తీసుకున్నారు?" అంటూ మేరుగ నాగార్జున ప్రశ్నించారు."యూరియా కొరత నుండి గిట్టుబాటు ధరల వరకు అన్నివిధాలా రైతులు నష్టపోతున్నా పట్టించుకోవటం లేదు. ముఖ్యమైన కలెక్టర్ల సమావేశం అంటే పవన్ కళ్యాణ్, లోకేష్‌లకు లెక్కలేదు. పవన్ ఒకసారి వచ్చి కాసేపు కూర్చుని వెళ్తే, లోకేష్ దుమ్మా కొట్టారు. ఉల్లి, టమోటా రైతుల గురించి చర్చే జరగలేదు. జగన్ ఆందోళనలకు దిగితే తప్ప చంద్రబాబు రైతుల గురించి ఆలోచించటం లేదు. మాపై ఎన్ని కేసులు పెట్టినా రైతుల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం. టమోటా, ఉల్లి రైతులను ఆదుకోవడానికి కర్నూలు కలెక్టర్ కి ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలి" అని మేరుగ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను వెలుగులోకి తెస్తే మీడియా సంస్థలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలపై చర్చకు వచ్చే దమ్ము టీడీపీ నేతలకు ఉందా?. 'మెడికల్ కాలేజీలను అమ్ముకునేందుకు రంగం సిద్ధం చేశారు. సంక్షేమ పథకాలను కోత కోసి పేదల నడ్డి విరిచారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను నిలువునా మోసం చేశారు. రెండు లక్షల కోట్లు అప్పు చేసిన చంద్రబాబు ఆ డబ్బంతా ఏం చేశారు?. ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పాలి" అని మేరుగ నాగార్జున నిలదీశారు.

# విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

శ్రీకాళహస్తి- గాయత్రి వార్తలు
( రిపోర్టర్- రంజిత్ చిత్తూరి)

రాష్ట్ర విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పీస్ రేట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, సబ్ స్టేషన్ ఆపరేటర్స్, పీక్ లోడ్, సెక్షన్ ఆపరేటర్లు, ఎటిపి ఆపరేటర్లు, మీటర్ రీడర్లు, స్టోర్స్ లో లోడింగ్, అన్ లోడింగ్ చేస్తున్న హమాలీలు ఇలా వివిధ రకాల పేర్లతో పని చేస్తున్నారన్నారు. వీరందరినీ రెగ్యులర్ చేస్తామని అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాలు హామీ ఇస్తున్నా, అమలు చేయటం లేదన్నారు. షిఫ్ట్ ఆపరేటర్లకు రూ.46 వేలు జీతం చెల్లించాలనీ, పెండింగ్ బకాయిలు వెంటనే జమ చేయాలనీ, సంస్థలో విలీనం చేయాలనీ, మీటర్ రీడర్లకు, స్టోర్స్ లో పనిచేస్తున్న హమాలీలకు పీస్ రేట్ విధానాన్ని రద్దుచేసి నెలవారీ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు ప్రమాదాల గురై మరణిస్తే వారికి ఏ విధమైనటువంటి నష్టపరిహారం యాజమాన్యం చెల్లించటం లేదని వాపోయారు. దీంతో వీరి మీద ఆధారపడిన కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన, రెగ్యులరైజేషన్ కోసం ఈ నెల 20న తిరుపతి ఎస్ఈ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం



చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డిమాండ్ నోటీసు పత్రాలను ఆవిష్కరించారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివ ప్రసాద్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి, రవికుమార్, ఆరోగ్యదాసు, రాజా, వినోద్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ తరపున పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 61వ అన్నదానం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)

శ్రీకాళహస్తిలో పేటా బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం జరుగుతున్న విషయం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు సపరిచయమే, అందులో భాగంగానే శ్రీకాళహస్తి బస్టాండ్ కూడలిలో సెప్టెంబర్ 18 వతేదీన 61వ డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమం సందర్భంగా పేటా బ్రదర్స్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే క్రమంలోనే



శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని, ఈ వారంతో 61వ వారానికి చేరామని, ఇదేవిధంగా మా శాయిశక్తుల ప్రతి గురువారం కూడ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకి అనుగుణంగా జనసేన పార్టీ తరపున శ్రీకాళహస్తిలో పలు సేవా కార్యక్రమాలు చేస్తుంటామని, అందులో భాగంగానే ఈ అన్నదాన కార్యక్రమాలు కూడ క్రమం తప్పకుండా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహకులుగా పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తొట్టంబేడు మండలం ఉపాధ్యక్షులు తేజ, దినేష్, గంధం శ్రీను, మనీ, నవీన్, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, రాజా, కత్తిమనిణి, సుబ్రహ్మణ్యం, కన్నలిచందు తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళల విభాగం నుండి బత్తెమ్మ, పద్మతో పాటు మరికొందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పి.ఎం.ఏ.వై 2.0 ఆంగికార్ పోస్టర్ ఆవిష్కరణ

కావలి: గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్ దాసరి

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పి.ఎం.ఏ.వై) 2.0 హౌసింగ్ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా "ఆంగికార్" పోస్టర్‌ను కావలి మున్సిపాలిటీ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పి.ఎం.ఏ.వై పథకం కింద అర్హులైన నిరుపేదలకు స్వంత ఇల్లు కల్పించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు"ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక ఆవశ్యకత. ఆ అవసరాన్ని తీర్చడమే ఈ పథకంతో సాధ్యం అవుతోంది. కావలి పరిధిలో అనేక కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నాయి" అని ఆయన తెలిపారు. అంతేకాక, ఆంగికార్ పోస్టర్ ద్వారా ప్రజల్లో హౌసింగ్ పథకం గురించి పూర్తి అవగాహన కలుగుతుందని, అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పథకం అమలులో పారదర్శకత, వేగం కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ




కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, హౌసింగ్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట లిథియం అయాన్ బ్యాటరీల కర్మాగారంలో భారీ అగ్ని ప్రమాదం 50 కోట్లపైగా ఆస్తి నష్టం

తిరుపతి, గాయత్రి వార్తలు :
(రిపోర్టర్-రంజిత్ చిత్తూరీ)



తిరుపతి జిల్లా, రేణిగుంట విమానాశ్రయ సమీపంలో ఉన్న మునోత్ ఇండస్ట్రీస్ లిథియం అయాన్ బ్యాటరీ కర్మకారంలో గురువారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు 50 కోట్ల విలువ కలిగిన ఆస్తి నష్టం వాటిలినట్లు విశ్వసనీయ సమాచారం. మంటలను అదుపు చేసేందుకు తక్షణ సహాయ చర్యలుగా 9 అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. ఏర్పేడు పోలీసులు సహాయక చర్యల్లో విధుల నిర్వహిస్తున్నారు. ఈ భారీ అగ్ని ప్రమాదానికి కారణం సాంకేతిక లోప మా! అకస్మాత్తుగా జరిగిన ప్రమాదమా..? నిర్ధారణ కావలసి ఉంది. అగ్ని ప్రమాదానికి గల కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యాజమాన్యం మాత్రం అగ్ని ప్రమాదం గల కారణాలు వెల్లడించక, గోప్యంగా ఉంచినట్లు విశ్వసినీ సమాచారం.

## సామాన్య కార్యకర్తకి శ్రీకాళహస్తి దేవస్థాన ఆలయ పాలకమండలి ఛైర్మన్ పదవి

శ్రీకాళహస్తి -గాయత్రి వార్తలు :
( రిపోర్టర్ -రంజిత్ చిత్తూరీ )

శ్రీకాళహస్తి ఉమ్మడి కూటమి జనసేన పార్టీకి చెందిన కొట్టే సాయి తన స్వగృహమునందు పార్టీ అధిష్టానం నుండి వచ్చిన సమాచారం ఆధారంగా విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని .ఈ సందర్భంగా కొట్టే సాయి



మాట్లాడుతూ శ్రీ కాళహస్తి ఆలయ పాలక మండలి ఛైర్మన్ గా అధిష్టానం నాకు అవకాశం కల్పించినందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి జన్మతః రుణపడి ఉంటానని, ప్రజాస్వామ్యంలో సమస్యలని ఎత్తి చూపే హక్కు కూడా లేదనట్టు గత పాలనలో ఒక నడుచుకున్న తీరుకి, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎలా అండగా వున్నారో మనమందరం చూశామని, కనుక కష్టపడి పని చేసే సామాన్య కార్యకర్తకి జనసేన పార్టీలో గుర్తింపు లభిస్తున్న అనడానికి, నేనొక ఉదాహరణగా చెప్పుకోవచ్చని, ఈ అవకాశం కల్పించిన శాసనసభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గరికపాటి చంద్రశేఖర్, మాధవ మహేష్, కుమార్ జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## చియ్యవరం గ్రామంలో అంకమ్మ తల్లి మహా కుంభాభిషేకం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)



శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామంలో వెలసిన శ్రీ అంకమ్మ తల్లి మహా కుంభాభిషేకం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తండ్రి బియ్యపు గోవిందా రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ అభివృద్ధి కొరకు మండల వైఎస్సార్సీపీ నాయకులు రూ.25,000/- విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కోగిలి సుబ్రహ్మణ్యం, ఉమ్మడి చిత్తూరు జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు డిల్లీ బాబు, సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపిటిసి వేమలయ్య, అలంకారయ్య, రఘురామయ్య, వెంకటేష్, బాలాజీ, పెంచుళ్ళయ్య, కోటి, శంకరయ్య, నరసింహులు, వెంకటముని, దేవేంద్ర, వేణు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు

కావలి: గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్ దాసరి



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో కావలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి నారాయణ, నెల్లూరు వెంకటేశ్వర రెడ్డి, కుందుర్తి కామయ్య ,కుందుర్తి శ్రీను, పందిటి కామరాజు, కృష్ణారెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి ,పుల్లయ్య , కృష్ణారెడ్డి (అయ్యోరు),పద్మ, కళ్యాణి, షాహుల్ కావలి రూరల్ రూరల్ మండల నాయకులు మండల నాయకులు జంపాని రాఘవులు, కృష్ణమూర్తి, బోగోలు మండల ఇంచార్జ్ మద్దిబోయిన వీర రఘు, దగదర్తి మండల నాయకులు కర్తం సురేందర్ రెడ్డి మరియు కావలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం రక్తదానం

గాయత్రి వార్తలు




భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా పక్షం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆ క్రమంలో వరంగల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీజేపీ ఉపాధ్యక్షులు, సేవా పక్షం జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సేవా పక్షం జిల్లా కన్వీనర్‌గా, మన ప్రియతమ నాయకుడు నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా 30వ సారి రక్తదానం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అన్నారు.

## ఇంజెక్షన్ వికటించి వ్యక్తికి పక్షవాతం. సదాశివపేట

గాయత్రి వార్తలు




సదాశివపేటలోని శ్రీ సాయి ఆసుపత్రిలో జ్వరం చికిత్స కోసం వచ్చిన 25 ఏళ్ల ఆదర్శ్‌కు వైద్యుడు శ్రీకాంత్ ఇంజెక్షన్ ఇవ్వగా, పది నిమిషాల్లో అతనికి కాలు, చేయి పనిచేయడం ఆగిపోయాయి. వెంటనే అతడిని హైదరాబాద్కు తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ, డాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు.

## రాజాజీ నగర్ సోషల్ వెల్ఫేర్ కమిటీ ఎన్నికలు

గాయత్రి వార్తలు



రాజాజీ నగర్‌లో నూతన సోషల్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు ఏకగ్రీవంగా కొత్త కమిటీని ఎన్నుకున్నారు.

ఎన్నికైన కమిటీ సభ్యులు:
అధ్యక్షుడు : ఎస్.కె. పాషా
ఉపాధ్యక్షులు : సుధాకర్, పెరుమాండ్ల రవి, ఎలా బోతారం అశోక్
ప్రధాన కార్యదర్శి : దొడ్డిపాటి రవి శివకుమార్ వేణు
కోశాధికారి : తోటపల్లి మహేందర్
జాయింట్ సెక్రటరీలు : సమ్మయ్య, పార్థసారథి, మధు, రాచర్ల కుమారస్వామి
కార్యవర్గ సభ్యులు : మీర్జా అజీజ్, ఎం.డి. యూసుఫ్, రాజిరెడ్డి, శంకరయ్య, భూపాల్ రెడ్డి
సలహాదారులు : గొల్లపల్లి కుమారస్వామి, సిహెచ్. బిక్షపతి, ఎస్. బిక్షపతి, మహేందర్ కుమార్, సుంచు, వేములకొండ రాజయ్య

ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, సామాజిక సేవలో మరింత బలోపేతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సెంట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ

గాయత్రి వార్తలు



వరంగల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో సెంట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. 8వ తరగతి విద్యార్థిని బి. శ్రీ వర్ష రెండవ స్థానం, కె. పూజ మూడవ స్థానం, 9వ తరగతి విద్యార్థిని పి. సహస్ర నాల్గవ స్థానం సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు ఇప్పుడు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణమైంది. పాఠశాల కరెస్పాండెంట్ సిస్టర్ ఫ్లెవియా మాట్లాడుతూ, "విద్యార్థుల కృషి, అంకితభావం అభినందనీయం. వారిని ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సౌజన్య పాత్ర విశేషం" అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సౌజన్య మాట్లాడుతూ, "కష్టానికి ప్రత్యామ్నాయం లేదు. క్రమశిక్షణ, అంకితభావం, శ్రమే విజయానికి మెట్లు" అని ప్రేరణాత్మకంగా సందేశం అందించారు. విద్యార్థుల కృషి, నిబద్ధత, సాహసం ఈ విజయాలకు మూలమని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా సెంట్ జాన్స్ ఉపాధ్యాయ కుటుంబం జాతీయ స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేసింది.


## మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట RTCలో ఉద్యోగాలు

గాయత్రి వార్తలు



సుదీర్ఘ విరామం తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి మెదక్ ఆర్టీసీ రీజియన్ పరిధిలో సంగారెడ్డి జిల్లాలో 52, మెదక్, సిద్దిపేటలో ఒకటి చొప్పున డ్రైవర్ పోస్టులు ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో 64, మెదక్ జిల్లాలో 4, సిద్దిపేటలో 4 శ్రామిక్ పోస్టులు ఉన్నాయి. అక్టోబర్ 8 నుంచి 28 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు.

## కుటుంబంలో గొడవలు.. అందుకే సైలెంట్‌గా ఉన్నా: మంచు లక్ష్మి



ఇంట్లో ఎవరు హిట్ అందుకున్నా.. అది అందరి విజయంగా భావించి ఆనందిస్తానని నటి మంచు లక్ష్మి అన్నారు. తన తండ్రి మోహన్‌బాబు తో కలిసి ఆమె నటించిన యాక్షన్ చిత్రం 'దక్ష' . సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రచారంలో ఆమె బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబంలో జరిగిన గొడవలపై మాట్లాడారు."మిరాయ్' విజయాన్ని నేను కూడా ఎంజాయ్ చేస్తున్నాను. కుటుంబంలో ఎవరికి సక్సెస్ వచ్చినా మా అందరిదిగా భావించి ఆనందిస్తా. ఒకరి కష్టం వృథా కావాలని ఎప్పుడూ కోరుకోను. జీవిత పాఠాలు నేర్చుకోవాలి అనుకుంటాను.. కానీ, కష్టానికి ప్రతిఫలం రాకుండా ఉండాలని ఎప్పుడూ కోరుకోను. ఎందుకంటే ఈ రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో నాకు తెలుసు. ఒక ఆర్టిస్ట్‌గా వాళ్లకు సలహాలు ఇస్తాను. 'మిరాయ్' సక్సెస్‌ను ఎంజాయ్ చేయమని మొన్న కలిసినప్పుడు కూడా మనోజ్‌కు చెప్పాను" "ఒక కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ నలిగిపోతారు. అలా జరగదు అని చెప్పడం అబద్ధం. కానీ, మేము ఉండేది అద్దాల మేడలో.. ఏం చెప్పినా తల, తోక కట్ చేసి వాళ్లకు నచ్చినట్లు రాసుకునే రోజులివి. అలాంటప్పుడు సైలెంట్‌గా ఉండడమే ఉత్తమం అని నాకు అనిపించింది. అందుకే మౌనంగా ఉన్నాను. గతంలో ఏది ఒప్పు, ఏది తప్పు అని ఆలోచించేదాన్ని. ఇప్పుడు అలా ఆలోచించడం లేదు. దీని వల్ల నేను ఆనందంగా ఉంటానా, బాధపడతానా అని ఆలోచిస్తున్నాను. జీవితంలో ఏదైనా మనకు ఒక పాఠం నేర్పడానికే వస్తుంది. ఏది జరిగినా మౌనంగా ఆలోచిస్తే ప్రశాంతత లభిస్తుంది" అని మంచు లక్ష్మి చెప్పారు.

## ఆ సమస్యతో పోలిస్తే అన్నీ చిన్నవే - సమంత



అనారోగ్యానికి మించిన సమస్య మరోకటి ఉండదని నటి సమంత అన్నారు. ఎలాంటి విషయాలనైనా అభిమానులతో పంచుకునే ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వ్యక్తిగత అంశాల గురించి మాట్లాడారు. తన జీవితంలో ఎన్నో దాటుకొని ఈ స్థాయికి వచ్చినట్లు చెప్పారు."ఆరోగ్య సమస్య రానంత వరకూ మనం చిన్న చిన్న వాటిని కూడా ఇబ్బందులుగా భావిస్తాం. వంద సమస్యలున్నట్లు అనిపిస్తుంటుంది. కానీ, ఒక్కసారి అనారోగ్యానికి గురైతే దాని ముందే ఏదీ పెద్దదిగా అనిపించదు. అప్పుడు దృష్టంతా ఆరోగ్యంపైనే పెడతాం. ప్రస్తుతం నేను నిద్ర, ఆహారం, మానసిక ప్రశాంతతపైనే ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నా. గతంతో పోలిస్తే వీటి విషయంలో కఠినంగా ఉంటున్నా. అందుకే నేను ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నాను" అని సమంత చెప్పారు. ఇటీవల కూడా ఇదే విషయంపై మాట్లాడారు. కెరీర్ పరంగాను మార్పులు చేసుకున్నట్లు వెల్లడించారు. ఎన్ని సినిమాలు చేశామనేది కాదని.. ఎంత మంచి చిత్రాలు తీశామనేది ముఖ్యమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇకపై ఒకేసారి ఐదు సినిమాలు చేయనన్నారు. కుటుంబంలో గొడవలు.. అందుకే సైలెంట్‌గా ఉన్నా: మంచు లక్ష్మి ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, సమంతతో పాటు అలీ ఫజల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

## నా జీవిత ప్రయాణం కష్టాలమయం కాబట్టే..!



విజయ్ ఆంటోనీ సినిమాలు తెలుగులో సందడి చేస్తూనే ఉంటాయి. 'బిచ్చగాడు' తర్వాత ఆయన తెలుగు కథానాయకుల్లో ఒకరిగా మారిపోయారు. ఆయన నటించిన కొత్త చిత్రం 'భద్రకాళి' ఈ శుక్రవారం రానున్న సందర్భంగా విజయ్ ఆంటోనీ బుధవారం విలేకర్లతో ముచ్చటించారు.'భద్రకాళి' మీ కెరీర్‌లో ఓ మైలురాయిలాంటి 25వ సినిమా కదా. కథ విషయంలో ప్రత్యేకమైన జాగ్రత్తలేమైనా తీసుకున్నారా? 23, 24, 25 ఇలా సంఖ్య మారొచ్చేమో కానీ, ప్రతి సినిమా నాకు ముఖ్యమే. నేను చేసే ప్రతి సినిమాకీ కథ పరంగా ప్రత్యేకమైన జాగ్రత్తలే తీసుకుంటా. అయితే 'భద్రకాళి' ప్రత్యేకత ఏంటంటే నా కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో రూపొందిన సినిమా.

**ఈ కథలో మిమ్మల్ని ఆకర్షించిన విషయాలేమిటి?**

పొలిటికల్ థ్రిల్లర్ సినిమాల్లో ఇదొక కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తుంది. ఇందులో నేనొక రాజకీయ మధ్యవర్తిగా కనిపిస్తా. ఇలాంటి పాత్రతో ఇప్పటివరకూ ఏ సినిమా రాలేదు.

**ఈ సినిమా ప్రయాణంలో మీకెదురైన సవాళ్లు ఎలాంటివి?**

ఇప్పటివరకూ సాగిన నా జీవిత ప్రయాణంలో లెక్కలేనన్ని కష్టాల్ని ఎదుర్కొన్నాను. అందుకే ఎలాంటి సవాళ్లు ఎదురైనా అవి కష్టాలు అనిపించవు. ఈ సినిమాకి నిర్మాతని నేనే. నా వెనకాల ఎవ్వరూ లేరు. ప్రతి పైసాని స్వయంగా తీసుకొచ్చి ఖర్చు పెట్టాల్సిందే. 15 నెలలపాటు ఈ సినిమా ప్రయాణం సాగింది. నిర్మాణ వ్యయం, వడ్డీలు, విడుదలకి సంబంధించి వ్యాపార లావాదేవీలు... ఇలా కచ్చితంగా కొన్ని ఒత్తిళ్లు ఎదురవుతాయి. కానీ వాటన్నిటినీ అధిగమించేంత శక్తి సినిమానే ఇస్తుంది. నిర్మాత సురేశ్‌బాబుతో నాకు మంచి అనుబంధం ఉంది. నా గత చిత్రం 'మార్గన్'ని ఆయనే విడుదల చేశారు. తెలుగు చిత్రాన్ని విడుదల చేస్తున్న నిర్మాత జవ్వాజి రామాంజనేయులు, నేను మరోసారి సురేశ్‌బాబు, రానా దగ్గుబాటితో కలిసి ప్రయాణం చేస్తున్నాం. వాళ్లు ఈ సినిమాని 300కిపైగా థియేటర్లలో విడుదల చేస్తున్నారు.

**25 సినిమాల ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే ఏమనిపిస్తోంది?**

నాలో ప్రతిభ ఉందో లేదో నాకు తెలియదు కానీ, నేను హార్డ్‌వర్కర్ అని చెప్పుకోవడానికి మాత్రం వెనకాడను. సినిమా కోసం రాత్రిపగలు అనే తేడా లేకుండా కష్టపడతాను. అదే నన్ను ఇక్కడివరకూ తీసుకొచ్చింది. తెలుగు ప్రేక్షకులు గొప్పగా ఆదరించారు, ప్రేమాభిమానాల్ని పంచారు. భవిష్యత్తులో కూడా ఇంతే నిజాయతీతో సినిమాలు చేస్తా.

**ఈమధ్య తెలుగులో మీ సినిమాలు తమిళ పేర్లతోనే విడుదల అవుతుండడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 'బిచ్చగాడు' తరహాలో తెలుగు పేర్లతో సినిమాలు విడుదల చేయకపోవడానికి కారణం ఏమిటి?**

ఓటీటీ వేదికలు సినిమాకి అన్ని భాషల్లో ఒకే పేరు ఉండేలా చూడాలని కోరుతున్నాయి. అందుకే అలా జరుగుతోంది. అంతే తప్ప వేరే ఉద్దేశం లేదు. చాలా సినిమాలు అలా ఒకే పేరుతోనే విడుదలవుతున్నాయి. అయితే ఒక భాషలో పేరు, మరొక భాషలో తప్పుడు అర్థం వచ్చేలా ఉందనిపిస్తే వెంటనే మార్చేస్తాం. 'బూకీ' అనే సినిమా పేరుని అలాగే మార్చాం.


## 'కల్కి 2' సడెన్ షాక్..

## ప్రాజెక్ట్ నుంచి దీపికా ఔట్



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' . గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ టీమ్ సడెన్ షాక్ ఇచ్చింది. దీని సీక్వెల్‌లో దీపికా పదుకొణె నటించడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది."జాగ్రత్తగా ఆలోచించిన తర్వాత మేం ఒక నిర్ణయానికి వచ్చాం. 'కల్కి' సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. తొలి భాగం కోసం ఆమెతో సుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ రెండో పార్ట్‌లో భాగస్వామి కాలేకపోయింది. గొప్ప టీమ్‌తో కల్కి సీక్వెల్ మీ ముందుకు వస్తుంది. భవిష్యత్తులో దీపిక మంచి సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాం" అని వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. నిర్మాణ సంస్థ ప్రకటనతో అభిమానులు షాక్ అవుతున్నారు. గత కొన్ని రోజులుగా దీపికా పేరు నిత్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్న విషయం తెలిసిందే. ఇటీవల ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ నుంచి వైదొలగినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఈ భారీ అప్‌కమింగ్ సినిమా నుంచి ఆమె వైదొలగడం చర్చనీయాంశంగా మారింది.సైన్స్ ఫిక్షన్ మూవీగా 'కల్కి 2898 ఏడీ' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ప్రభాస్ భైరవ పాత్రలో కనిపించగా దీపికా పదుకొణె సుమతి పాత్రలో అద్భుతమైన నటనతో సినిమాకే హైలైట్‌గా నిలిచారు. ఇప్పుడు దీని సీక్వెల్‌లో ఆమె స్థానంలో ఎవరు నటిస్తారన్నదే హాట్ టాపిక్‌గా మారింది.

## ఆ రెండే కీలకం



అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి నటించే సినిమా కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు సినీ ప్రేమికులు. కొన్నాళ్లుగా ప్రచారంలో ఉన్న ఈ కలయికలో సినిమాపై కమల్‌హాసన్ ఇటీవల జరిగిన సైమా వేడుకలో స్పష్టతనిచ్చారు. దాంతో 46 ఏళ్ల తర్వాత ఈ ఇద్దరూ కలిసి నటించనున్న ఆ సినిమా ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా అనే ఆసక్తి అందరిలోనూ వ్యక్తం అవుతోంది. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుందనే సంగతి మొదట్నుంచీ వినిపించింది. అయితే ఈ చిత్రానికి సంబంధించి రజనీకాంత్ బుధవారం ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. కమల్‌హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఇంటర్నేషనల్ సంస్థతోపాటు, ఉదయనిధి స్టాలిన్ సంస్థ రెడ్ జెయింట్ మూవీస్ కలిసి నిర్మిస్తున్న సినిమాలకి తాను సంతకం చేసిన మాట వాస్తవమేనని చెప్పారు రజనీకాంత్. అయితే కథ, దర్శకుడు ఇంకా ఖరారు కాలేదన్నారు. చెన్నైలో మీడియాతో మాట్లాడుతూ కమల్‌హాసన్‌తో కలిసి మళ్లీ నటించాలని తనకూ ఉందని, అయితే అదంతా కథ, దర్శకులపైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు. రజనీకాంత్ మాటల్నిబట్టి ఇప్పటివరకూ ప్రచారంలో ఉన్న లోకేశ్ కనగరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం లేదని స్పష్టమవుతోంది. మరి ఆ అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇటీవలే లోకేశ్ దర్శకత్వం వహించిన 'కూలీ'లో రజనీకాంత్ నటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం అంచనాల్ని అందుకోలేకపోయింది.